# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

**రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్యసాయం పెంపు పథకం ప్రారంభంలో ఉప్పల్, మల్కాజిగిరి ఎమ్మెల్యేలు బండారి లక్ష్మారెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డి**



రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్యసాయం పెంపు పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, అధికారులు, కార్పొరేటర్లు



మల్కాజిగిరిలోని ఏరియా దవాఖానలో రాజీవ్ ఆరోగ్యశ్రీ సేవల ప్రారంభంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి

ఉప్పల్, డిసెంబర్ 10 : ప్రజా సంక్షేమానికి తగిన చేయూతనందిస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఉప్పల్‌లోని తాసీల్దార్ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్యసాయం పెంపు పథకాలను ఆదివారం ఆయన ప్రారంభించారు.ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన వైద్యసాయం అందించడానికి కృషి చేస్తున్నామని అన్నారు. ఆర్టీసీ బస్సులో మహిళలకు కల్పించిన ఉచిత బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. వైద్యసేవలకు సహాయం అందించడానికి తాను ముం దుంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ మనోహర్, డిప్యూటీ డీఎంహెచ్ఓ నారాయణరావు, కార్పొరేటర్లు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, బండారు శ్రీవాణి, దేవేందర్‌రెడ్డి, ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ అంజయ్య పాల్గొన్నారు.

మల్కాజిగిరి, డిసెంబర్ 10: ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం మల్కాజిగిరిలోని జిల్లా ఏరియా దవాఖానలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .. ప్రభుత్వ దవాఖానలో మెరుగైన వైద్య సేవలు అందజేయడానికి మౌలిక సదుపాయా లు కల్పిస్తామని అన్నారు. ప్రజలకు ఆరోగ్య సేవలు మరింత చేరువగా ఉండడానికి బస్తీల్లో మరిన్ని బస్తీ దవాఖానలు ప్రారంభిస్తామని అన్నారు. ఇప్పటికే ఉన్న బస్తీ దవాఖానల్లో మరిన్ని సేవలను విస్తరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో దవాఖాన సూపరింటెండెంట్ ప్రసాద్, తాసీల్దార్ వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు శ్రవణ్, మేకల సునీతారాము యాదవ్, క్యానం రాజ్యలక్ష్మి, సునీతాచంద్రశేఖర్ యాదవ్, మురుగేష్, మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం..



మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆదివారం ఉప్పల్‌లో మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి *– ఉప్పల్, డిసెంబర్ 10*



మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయం వద్ద మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆదివారం మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్ ప్రయాణాన్ని తాసీల్దార్ వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లతో కలిసి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి.
*–మల్కాజిగిరి, డిసెంబర్ 10*



## వైభవంగా శ్రీవారి కల్యాణం

ఆనంద్‌బాగ్ చౌరస్తాలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసుని కల్యాణాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. దేవాలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకటరమణాచార్యులు, అర్చకులు తులసీ వెంకటరమణా చార్యులు ఉత్సవమూర్తులను పట్టువస్త్రాలతో సర్వాంగ సుందరంగా అలంకరించి, మేళ తాళాలు, భాజా భజంత్రీలు, వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ స్వామివారి కల్యాణాన్ని నిర్వహించారు. దేవాలయ కార్యనిర్వాహనాధికారి రవీంద్రా రెడ్డి, క్లర్క్ సుధాకర్ , అర్చకులు వేణు, వరదరాజులు పాల్గొన్నారు. *– నేరేడ్‌మెట్, డిసెంబర్ 10*

## ఘనంగా అయ్యప్ప మహా పడిపూజలు

మల్లాపూర్, డిసెంబర్ 10 : మల్లాపూర్ డివిజన్, సూర్యనగర్‌లోని శ్రీ గణపతి దేవాలయం నుంచి ఆదివారం గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్పస్వామి ఉరేగింపులో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం కార్పొరేటర్ జనప్రియ, భవానీనగర్‌లలో జరిగిన పడిపూజల్లో పాల్గొన్నారు.

- చర్లపల్లి రామాలయంలో అయ్యప్ప సేవా సమితి గురుస్వామి రుద్రగోని వెంకటేష్‌గౌడ్ ఆధ్వర్యంలో కేశవ్ గురుస్వామి 32వ మండల మహా పడిపూజను ఘనంగా నిర్వహించారు. ఈసీనగర్ విజయ గణపతి దేవాలయం నుంచి రామాలయం వరకు కర్పూర హారతితో ఉరేగింపు, అనంతరం అభిషేకం, పడి హారతి నిర్వహించారు. పూజలో స్వాములు డి.నాథం, కె.సురేశ్, ఎం.నర్సింహచారి, బాబుగౌడ్, లక్ష్మ ణ్, రాంకోటి, నందు, నాయకులు రుద్రగోని రాంచందర్‌గౌడ్, నాథంగౌడ్, రమేశ్, బీరప్ప, గణేశ్, సురేశ్ పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత..

ఉప్పల్, డిసెంబర్ 10 : హబ్సిగూడ క్యాంపు బస్తీకి చెందిన శ్యామ్ మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అతని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ మేరకు బీఆర్‌ఎస్ నేతలు శ్యామ్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం అందించారు. యాదగిరి కైలాసపతి, శంకర్, ఖలీల్, ఎడ్ల పరమేశ్వర్ పాల్గొన్నారు.

## సీపీఐ కేరళ రాష్ట్ర కార్యదర్శి, రాజేంద్రన్ మృతిపై సంతాపం

కాప్రా, డిసెంబర్ 10: సీపీఐ జాతీయ కార్యదర్శివర్గ సభ్యులు, కేరళ రాష్ట్ర పార్టీ కార్యదర్శి కణం రాజేంద్రన్ మృతిచెందడం పట్ల పార్టీ కాప్రా సమితి సంతాపం వ్యక్తం చేసింది. కొచ్చిన్‌లో గుండెపోటుతో రాజేంద్రన్ అకాల మరణం చెందారని, ఆయన మృతి పార్టీకి తీరని లోటని పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బోస్ అన్నారు. ఆదివారం ఈసీఐఎల్‌లోని నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్‌లో రాజేంద్రన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

## గౌతంనగర్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా..

నేరేడ్‌మెట్, డిసెంబర్ 10: గౌతంనగర్ డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆదివారం గౌతంనగర్ డివిజన్ బీఆర్‌ఎస్ నేత బోనగిరి సురేశ్‌యాదవ్ ఆధ్వర్యంలో కాలనీసభ్యులు ఎమ్మెలేను కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ..ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ..డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో డివిజన్ నాయకులు మెహర్ బాబు, వీరస్వామి యాదవ్, రవీందర్‌రెడ్డి, వెంకటేశ్, అంజియాదవ్, సూర్యకళ, శ్యాంకుమార్ , తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు పరిష్కరిస్తాం..

మల్కాజిగిరి, డిసెంబర్ 10: ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం బోయిన్‌పల్లిలోని కార్యాలయంలో ఎమ్మెల్యేను మాజీ కార్పొరేటర్ జగదీశ్‌గౌడ్‌తో పాటు నాయకులు కలిసి అభినందించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారంలో ప్రజల సమస్యలను గుర్తించానని, వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తామని అన్నారు. బస్తీల్లో మరిన్ని బస్తీ దవాఖానలు ఏర్పాటు చేస్తామని అన్నారు. కార్యక్రమంలో జగదీశ్‌గౌడ్, సుధాకర్‌యాదవ్, దశరథ్, వేణు, మహేశ్‌గౌడ్, జానకీరామ్, రాజు ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.


## CAUTION NOTICE

Know to all people under the instructions of my client SMT. ASGARI BEGUM, W/o. Shaik Saleem, D/o. Pasha Miyan, Aged About 42 Years, Occu: Pvt. Employee, R/o. H.No. 2-2-185/32/A, R.K. Nagar, Amberpet, Hyderabad-500013 ( 2). SRI. SHAIK SALEEM, S/o. Lateef, Aged About 34 Years, Occu: Pvt. Employee, R/o. H.No.74-27-14, Ayyappa Nagar, Police Road, Vijayawada (Urban), Krishnanagar, Krsihna District, Andhra Pradesh-520007 & Presently Residing at H.No. 2-2-185/32/A, R.K.Nagar, Amberpet, Hyderabad-500013 under whose instruction I am giving this caution notice.

My client states that they got instruction with (1). Sri. Ravinder Banoth, S/o. Sri. Manshing, (2) Sri. Katam Swamy, S/o. Sri Katam Laxmaiah, as they represented that they are owner and possessor of schedule property all that the semi-Finished house on plot bearing No. 11 western part, in survey No. 64/Part admeasuring 100 sq. yards or 83.06 sq. meters consisting ground floor, with having plinth area 681-72 Sft., situated at Boduppal village, under Bodupppal municipal corporation, Medipally Mandal, Medchal Malkajgiri District, Telangana state "no house no was allotted" and the same is more particularly shown in the schedule and the same will be hereinafter called notice schedule property.

Being the above mentioned property to being purchased by my client hereby as such this caution, notice any person having any objection of what so ever nature. They may come forward and with written objection by enclosing the documents related to the objection within 5 days from the date of their publication with prior sending a whatsApp message either to my client phone No. 8099720162 or to my phone No. 9849044046.

If no objections is received by anybody the later objections cannot be considered and treat the caution notice as final caution notice.

**NOTICE SCHEDULE PROPERTY**

All that the semi-Finished house on plot bearing No. 11 Western part, in survey No.64/part, admeasuring 100 sq. yards or 83.06 sq.meters Consisting ground floor, with having plinth area 684.72 sft., situated at Boduppal village, under Boduppal municipal corporation, Medipally Mandal, Medchal-Malkajgiri District, Telangana State and within following boundaries. "no house no was allotted". **BOUNDARIES:** East: Plot No.8, West: 20' Wide Road, North: Plot NO.11 Eastern Part, South: plot NO.10, Hence This Notice.
Date: 27-11-2023,

Sd/- **K.PASHUPATHI ESWARNATH, K. SHOBHA RANI**
ADVOCATES, **K.PEN LEGAL SERVICES.**
Flat No. 208, Second Floor, H.No. 1-2-15, Karan Center, S.D. Road, Patny Center, Secundrabad. Cell : 9849044046.